క్లుప్తంగా

సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్



లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న జానన్స్, వెంకటస్వామి, భోగయ్య

భీమవరం(ప్రకాశం చౌక్): పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిది జానన్స్, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అన్నారు. గురువారం భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలో 8,9,10 వార్డులకు సంబంధించి రెండో విడత టిడ్కో ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని, భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మరలా ఎమ్మెల్యేను చేసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ భీమవరంలో రెండు విడతల్లో 3,400పైనే టిడ్కోలబ్ధిదారులు ఉండగా, వారికి వార్డు వార్డుల వారీగా పట్టాలు అందిస్తున్నట్లు చెప్పారు. భీమవరం 13 వార్డుల్లో గురువారం రెండో విడత 109 టిడ్కో ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేసినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు తెలిపారు. కార్యక్రమంలో కోడే యుగంధర్, చెల్లుబోయిన సూర్యప్రకాష్, కానుబోయిన వెంకటరమణ, వేండ్ర విజయదుర్గ, బొక్కా గోపి, గంగరాజు, బొత్స ధర్మ, చెల్లింకి గిరి, మల్లుల శ్రీనివాసరావు, ఆయా సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌ల పంపిణీ చేసిన దృశ్యం

వీరవాసరం: రాయకుదురు హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెద్దం భారతీ భాస్కరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుబ్బల సత్యనారాయణ హాజరై విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యుడు గెద్దం ముసలయ్య, ఉపాధ్యాయులు వీరవల్లి నాగేశ్వరరావు, పి.గురుమూర్తి, కాయల వీరాస్వామి, అంగరవేణు, గజేంద్ర గట్కర్, కె.సూర్యవాణి, కుమారి, లక్ష్మీదుర్గ, అరుణ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీటీసీ రాంబాబుకు పీవీఎల్ పరామర్శ

కాళ్ల: ఏలూరుపాడు గ్రామ ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు కుటుంబాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు గురువారం పరామర్శించారు. ఎంపీటీసీ రాంబాబు మాతృమూర్తి రేవతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు ఆయన ఏలూరుపాడు గ్రామం వెళ్లి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీవీఎల్ వెంట ఎంపీపీ పెనుమత్స విశ్వనాథ్‌రాజు, దాట్ల శ్రీనివాస్ రాజు, మంతెన రామకృష్ణంరాజు, దాట్ల రామ బద్రిరాజు, బండ్రెడ్డి ఆది, పడమట సతీష్, పార్టీ నాయకులు ఉన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

భీమవరం: అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడంటూ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భీమవరం టూటౌన్ ఎఎస్సై సూర్యనారాయణ గురువారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. భీమవరం టూటౌన్ పరిధిలోని బలుసుమూడికి చెందిన ఎస్.ఎ. రజినికి 23 ఏళ్ల క్రితం భీమవరం మండలం కోమటితిప్ప గ్రామానికి చెందిన పూర్ణచంద్రరావుతో వివాహమైంది. గత కొంతకాలంగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడంటూ రజని చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై తెలిపారు.

నియోజకవర్గ సేవకుల సదస్సు



మాట్లాడుతున్న వైఎస్ విమలా రెడ్డి

వీరవాసరం: ప్రేమ, దయ, శాంతి, సహనం కలిగి ఉండటం ద్వారా ప్రభువైన ఏసుక్రీస్తు ఆశీర్వాదం పొందవచ్చని అంతర్జాతీయ సువార్తికులు వైఎస్ విమలా రెడ్డి అన్నారు. వీరవాసరం తులసి కన్వెన్షన్ సెంటర్లో గురువారం నిర్వహించిన భీమవరం నియోజకవర్గ సేవకుల సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ సలహాదారు బి.బాలస్వామి, చైర్మన్ మేడిద జాన్సన్, జిల్లా అధ్యక్షులు జ్యోతి ఆనంద్, ఏపీ పాస్టర్ ఫెలోషిప్ అదనపు కార్యదర్శి జవానాస్ ప్రేమ్ కుమార్ మల్లిపూడి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- రాయలం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్‌ల ప్రారంభం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. గురువారం భీమవరం మండలం రాయలం గ్రామంలో ఆంజనేయస్వామి గుడి వద్ద రూ.51 లక్షల 20 వేలతో నిర్మించబోయే సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు., బైపాస్ రోడ్డు వద్ద రూ.77 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను, పాత పంచాయతీ ఆఫీస్ వద్ద రూ.40 నిధులతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను, ఉప్పుగుంట చెరువు వద్ద సీసీ రోడ్డును, డ్రెయిన్, సర్రాజు లేఅవుట్ వద్ద రూ.47 లక్షల 70 వేలతో సీసీ రోడ్డును, ఉప్పుగుంట చెరువు ఏరియా వద్ద సీసీ రోడ్డును ప్రారంభించారు. అంతేకాక రూ.కోటి 11 లక్షల 90 వేల నిధులతో సాయిబాబు గుడి వద్ద సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయగా, అదే ప్రాంతంలో రూ.11 లక్షల 20 సీసీ రోడ్డుకు, గాంధీ నగర్ వద్ద రూ.16 లక్షల 30 వేల సీసీ రోడ్డును, రూ.41 లక్షల 35 నిధులతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని ఎమ్మెల్యే ప్రారంభించారు. మొత్తం రూ.5 కోట్ల 47 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్‌లను ఆయన ప్రారంభించి మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస మాట్లాడుతూ నాడు, నేడు నియోజకవర్గంలో తన హయాంలోనే పెద్దెత్తున అభివృద్ధి జరిగిందని, ఇంకా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. మొదటి సారి 2004లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో 126 ఎకరాల భూమిని సేకరించి రూ.9 కోట్ల నిధులతో 60 ఎకరాలలో భారీ తాగునీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించినట్లు చెప్పారు. తాడేరు రోడ్లో 11 ఎకరాలలో 700 గృహాలను ఇందిరమ్మ కాలనీ పేరుతో నిర్మించినట్లు తెలిపారు. ఆనాడే 82 ఎకరాల భూమిని పేదలకు సేకరించగా నేడు టిడ్కో పథకంలో లబ్ధిదారులకు గృహాలను అందిస్తున్నామన్నారు. ఆనాడు యనమదుర్రు డ్రెయిన్‌పై 4 వంతెనలను మంజూరు చేయించగా, గత పాలకులు 3 వంతెనలు నిర్మించి గాలికి వదిలేశారన్నారు. ఆ వంతెనలకు అప్రోచ్‌ల నిమిత్తం రూ.36 కోట్లు మంజూరు చేయించగా, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. 2019లో అధికారం చేపట్టాక నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.50 వేలు 10 లక్షలు వరకు లబ్ధి చేకూర్చారన్నారు. గ్రామాలలో సచివాలయాలు, ఆర్‌బీకే సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. వేల కోట్లతో పోర్టులు, హార్బర్‌లు నిర్మిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, పంచాయతీ రాజ్ శాఖ డీఈ స్వామి నాయుడు, చినిమిల్లి నాగన్న, శ్రీనివాస్, అడబాల అర్జునరావు, చెల్లబోయిన బుజ్జి, కండిబోయిన వాసు, కౌరు పాండురంగారావు, విప్పర్తి దొరబాబు, వీరమల్లు రాజ్‌కుమార్, యాడంగి రవి, చినిమిల్లి బాబి, ముందుండి అరుణ్ కుమారి, కోమటి రాంబాబు, కోళ్ల బాలకృష్ణ, మోకా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

'చిప్స్ టు స్టార్టప్'ను సాధించిన విష్ణు విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: 'చిప్స్ టు స్టార్టప్'ను సాధించడం తమ విద్యార్థుల ఘనత అని, ఇది మెమరీ-ఆప్టిమైజ్డ్ కో-ప్రాసెసింగ్ యూనిట్ ఎడ్జ్ ఎ1ని అభివృద్ధి చేయడంలో కీలకమైన భాగమని ఇది హెల్త్‌కేర్, ఫైనాన్స్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్‌తో సహా వివిధ రంగాల్లో విస్తరించి ఉన్న అప్లికేషన్‌లతో కూడిన సాంకేతికతని భీమవరం శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు అన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ద్వారా 'చిప్స్ టు స్టార్టప్' (సీ2ఎస్) ఇనిషియేటివ్‌లో ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్ట్‌ను రూపొందించి విజయం సాధించిన విద్యార్థులను గురువారం కళాశాలలో అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరాజు, కె .పద్మావతి, ఎంవీ గణేశ్వరరావు, ఎంవీ సుబ్బారావు, జి.చల్లారామ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ కోసం జగనే సీఎంగా ఉండాలి

- 30న జరిగే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి
- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ పిలుపు



'ఎన్నికలకు సిద్ధం' అనే బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న పీవీఎల్, శ్రీనివాసరాజు, పార్టీ నాయకులు

కాళ్ల: రాష్ట్రంలో అందరి భవిష్యత్ బాగుండాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు అన్నారు. కాళ్ల మండలం పెద అమిరం గ్రామంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహరాజు మాట్లాడుతూ ఈనెల 30న ఏలూరులో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎన్ని పార్టీలు, ఎంత మంది నాయకులు ఏకమైనా కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నని ధీమా వ్యక్తం చేశారు. మంచి జరిగితేనే ఓటు వేయాలని కోరే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ రెండు నెలలు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు సిద్ధమనే బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీలు పెనుమత్స విశ్వనాథరాజు, భూపతిరాజు చంటిరాజు, కటారి జయలక్ష్మి, ఇందుకూరి శ్రీహరిరాజు, జెడ్పీటీసీలు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, వేగేశ్న వెంకటరాజు, రణస్థుల మహంకాళి, ఆకివిడు, ఉండి ఏఎంసీ చైర్మన్‌లు షేక్ రసూల్ బీబీ, బొక్కా వెంకటేశ్వర్లు, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండి ఎస్సైగా లక్ష్మణ్

ఉండి: ఉండి ఎస్సైగా ఎం.లక్ష్మణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పెదవేగి నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సైను వీఆర్‌కు పంపడంతో అప్పటి నుంచి ఉండి ఎస్సై పోస్టు ఖాళీగానే ఉంది. ఆకివీడు రూరల్ సీఐ కె.సత్యనారాయణ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ ఉండిలో ఫ్రెండ్లీ పోలింగ్‌కు కృషి చేస్తానని అన్నారు.

27, 28 తేదీల్లో భక్త సమ్మేళనం

కాళ్ల: కాళ్ళకూరులోని రామకృష్ణ సేవా సమితి, పెద అమిరంలోని స్వామి వివేకానంద సేవా సమితి సంయుక్త ఆధ్వర్యాన మధ్యాంధ్ర రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ నాల్గో భక్త సమ్మేళనం ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్నట్లు స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు గురువారం తెలిపారు. కాళ్ల మండలం ప్రాతళ్ళ మెరక గ్రామంలోని ఆశ్రమ కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులంతా పాల్గొని స్వామి వార్ల ఆశీర్వచనం పొందాలని కోరారు.

పండుగలా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ఉండి: 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు పండుగ వాతావరణంలో జరిగాయి. నియోకవర్గ స్థాయిలో ఉండిలో రెండురోజుల పాటు జరిగిన పోటీలు ముగిసాయి. గురువారం ఉండిలో క్రికెట్, ఉప్పులూరులో పురుషుల కబడ్డీ పోటీలు జరిగాయి. ఉప్పులూరులో జరిగిన పురుషుల కబడ్డీలో ఉండి, కాళ్ల జట్లు ఫైనల్‌లో పోటీపడ్డాయి. ఈ పోటీలో కాళ్ల జట్టు 27-17 తేడాతో ఉండి జట్టును ఓడించింది. అలాగే ఉండిలో ఆకివీడు, ఉండి జట్ల మధ్య క్రికెట్ ఫైనల్ పోటీ జరిగింది. ఈ పోటీలో ఆకివీడు జట్టు 13 పరుగుల తేడాతో ఉండి జట్టును ఓడించి విజేతగా నిలిచింది. విజేత జట్లను తహసీల్దార్ వై.శ్రీనివాస్, ఎంపీడీవోఎస్.రవీంద్ర, ఈవోపీఆర్డీ కొండలరావు, ఎంపీటీసీ నిమ్మల కేశవకుమార్ అభినందించారు.

మరోసారి వైఎస్ జగన్ ప్రభంజనం ఖాయం



33వ వార్డులో మాట్లాడుతున్న తోట భోగయ్య

భీమవరం(ప్రకాశం చౌక్): త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల అండదండలతో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనం ఖాయమని వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. గురువారం స్థానిక 33వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జి తోట సాయిబాబా ఆధ్వర్యాన తొలుత సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో ఎఎస్ రాజు, రేవూరి గోగురాజు, గంటా సుందర్ కుమార్, గుంటి ప్రభు, ముత్యాల బుజ్జి, ఇంటి సత్యనారాయణ, అడబాల రామకృష్ణ, కొట్టి కుటుంబరావు, చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలపర్తి జోనా, తాళ్లపూడి పరమేశ్వరరావు, కనుమూరి విజయదుర్గ, మాదిరెడ్డి శ్రీనివాస్, తుళ్లూరి చంటి, కైలా పాండురంగారావు, పైపూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వ్యక్తి భవిష్యత్‌కు బాట



పెద కాపవరం జెడ్పీ స్కూల్‌లో శతాధిక వృద్ధ ఓటర్లను సత్కరించిన దృశ్యం

ఆకివీడు: ఓటు వ్యక్తి భవిష్యత్‌కు బాట వంటిదని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, తహశీల్దార్ విజయ భారతి అన్నారు. గురువారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని అయిభీమవరం, పెద కాపవరం, ఆకివీడులో సీనియర్ ఓటర్లను సత్కరించారు. 110, 100, 85 ఏళ్ల సీనియర్ ఓటర్లు కట్రెడ్డి వీర వెంకయ్య, కఠారి నర్సింహామూర్తి, కఠారి చల్లేశ్వరరావులు మాట్లాడుతూ ఆనాడు చేతులెత్తే పద్ధతిలో ఓటు ఉండేదని, 20 శాతం మందికి మాత్రమే ఓటు హక్కు ఉందన్నారు. నేడు నూరు శాతం ఓటు హక్కు పొందిన ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొటికలపూడి సురేష్, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, కొట్ట మాణిక్యాలరావు, ప్రధానోపాధ్యాయుడు సన్నిధి వెంకటేశ్వరరావు, బందెల శ్రీకాళహస్తీశ్వరుడు పాల్గొన్నారు.

ఓటు జీవితానికి మలుపు

ఉండి: ఓటు అనేది మన జీవితాన్ని నిర్దేశిస్తుందని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. గురువారం ఉండిలో ఓటర్ల దినోత్సవాన్ని ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి ఉండి సెంటర్ వరకు కళాశాల విద్యార్థులతో ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉండి సెంటర్‌లో మానవహారం ఏర్పడ్డారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ ఓటర్లు, కొత్తగా ఓటు పొందిన యువ ఓటర్లను డీపీఓ, తహసీల్దార్, ఎంపీడీవో ఎస్.రవీంద్ర సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ పోలీస్ కవాతు రిహార్సల్స్



రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

భీమవరం: భీమవరం కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను గురువారం ఎస్పీ యు.రవిప్రకాష్ పర్యవేక్షించారు. పోలీస్ కవాతు రిహార్సల్స్‌లో పరేడ్ కమాండర్‌గా అడ్మిన్ ఆర్‌ఐ కె.శ్రీకాంత్ వ్యవహరించగా ఏఆర్ డీఎస్పీ ఎం.సత్యనారాయణ ఆధ్వర్యాన కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే కవాతు అద్భుతంగా ఉండాలన్నారు. వేడుకలకు ముఖ్యఅతిథులు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కవాతు అనంతరం నిర్వహించే శకట ప్రదర్శనలో ప్రతి శకటానికి మధ్య సమాన దూరం ఉండేలా చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరించాలని ఆదేశించారు. ముందుగా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) వి.భీమారావు, భీమవరం డీఎస్పీ బండారు శ్రీనాథ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మోజెష్, వెల్ఫేర్ ఆర్‌ఐ వెంకట్రావు, భీమవరం వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయం



భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: రాబోయే వేసవిలో నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. గురువారం సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ఆధ్వర్యాన ఉండి సంత మార్కెట్ వద్ద గల తాగునీటి చెరువు అవుట్‌లెట్ పనులకు ఆయన భూమిపూజ చేశారు. నిమ్మలపేట రామాలయం వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సంత మార్కెట్‌లో తాగునీటి చెరువులో నిలువ ఉంచిన నీరు ఇబ్బందిగా మారుతుండటంతో చెరువుకు అవుట్‌లెట్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. తన సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పీవీఎల్ చెప్పారు. ఉండి నిమ్మలపేటలోని రామాలయం వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5.50 లక్షలతో 150 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు పీవీఎల్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి, జానపద కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రణస్తుల మహంకాళి, ఎంపీటీసీలు సత్యవతి, గిరడ రమణ శ్రీను, బ్యాంకు డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జునరావు, కమతం బెనర్జీ, గుండాబత్తుల సుబ్బారావు, అంగర రాంబాబు, బొచ్చా అచ్చారావు, రాయి సతీష్, ఏఎంసీ డైరెక్టర్ జంనా నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య



అయిభీమవరం జెడ్పీ హైస్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వెంకట్రాజు

ఆకివీడు: పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తీసుకువచ్చి, విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) అన్నారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలో కనుమూరు వెంకట నర్సింహరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బైజూస్ ట్యాబ్‌లు, జెడ్పీ ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. విద్యా రంగంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పథకాలు మళ్లీ మళ్లీ కొనసాగాలంటే మరలా జగనే సీఎం అయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు గాలి సామ్రాజ్యం, గుర్రం బాల వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సన్నిధి వెంకటేశ్వరరావు, కనుమూరు కృష్ణంరాజు, వార్డు సభ్యులు ముదుండి పెద్దిరాజు, నొకట్ల శ్రీనివాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను బట్టి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

భీమవరం: షెడ్యూల్డ్ కులాలకు (మాల, మాదిగ)వారి మత విశ్వాసాలను బట్టి కాకుండా భారతీయ సంప్రదాయాలను బట్టి కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లకు దళిత నాయకులు వేర్వేరుగా గురువారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు కేసీ రాజు మాట్లాడుతూ మాల, మాదిగలు హిందూ, బౌద్ధ మతాల్లో ఉన్నవారు క్రైస్తవ విశ్వాసంతో సహా భారత సంప్రదాయాలు పాటిస్తున్న వీరిపై మత విశ్వాసాలకు సంబంధం లేకుండా కులాలను బట్టి కులవివక్షతకు, అత్యాచార దాడులకు గురవుతున్నప్పటికీ క్రైస్తవ విశ్వాసంలో ఉన్నారన్న కారణంతో కులాలను బట్టి కుల ధృవీకరణ పత్రం పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలపర్తి జోనా, పిల్లి మునలయ్య, పి.దేవదానం, బి.రమేష్ బాబు, కె.వెంకటరావు, గంటా సుందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యార్థులకు డైనింగ్ హాల్ ఏర్పాటు

ఉండి: దాతల సహకారంతో మండలంలోని చెరుకువాడ జెడ్పీ హైస్కూల్‌లో రూ.17లక్షలతో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌ను గురువారం డీఈవో వెంకట రమణ, సర్పంచ్ కొండవేటి సాంబశివరావు ప్రారంభించారు. కెనరా బ్యాంక్ ఏజీఎం తోట రవిచంద్ర, సీఈవో కలిదండి సత్యనారాయణరాజు బ్యాంక్ ఆధ్వర్యాన డైనింగ్ హాల్ కోసం రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, హెచ్ఎం గాదిరాజు వెంకట రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.